అట్టహాసంగా అవతరణ వేడుకలు

● వాడవాడలా జాతీయ, తెలంగాణ జెండావిష్కరణలు ● తెలంగాణ అమరవీరులకు ఘననివాళి

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారం

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి

శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, జూన్ 2: కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ కల సాకారమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి ఇంటివద్ద జాతీయ జెండాతోపాటు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్, జ్యోతిబాపూలే, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ 14ఏండ్ల సుధీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ రక్షణ కవచమని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పుష్పలత, మాజీ చైర్పర్సన్ లక్ష్మి, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పోరాట పటిమతోనే..

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 2: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాట పటిమతోనే తెలంగాణ సాధించామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ, బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌గౌడ్, వెంకన్న, నర్సింహులు, యాదయ్య, ఆంజనేయులు, శివరాజ్, దేవేందర్‌రెడ్డి, కరుణాకర్ గౌడ్, మోహన్ బాబు, ఇక్బాల్, సతీశ్, అన్వర్, సుధాకర్, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

బీమా చెక్కును అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, జూన్ 2: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగారం చౌరస్తా వద్ద పార్టీ కార్యాలయంలో రాజేందర్‌రెడ్డి జాతీయ, బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు సంతాపం తెలిపి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పార్టీ తరఫున మృతుడి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల బీమా మంజూరైంది. సోమవారం సింగారం చౌరస్తా వద్ద ఉన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్త భార్య మంజులకు బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మొసట్ జ్యోతి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జగదీశ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అంజలి, సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, జూన్ 2: దేశంలోనే అగ్రభాగాన నిలిచిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేయడానికి పూనుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య జెండావిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల 60ఏండ్ల కలను సాకారం చేసేందుకు ఉద్యమనాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 14ఏండ్లు పోరాటం చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించారన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి 10ఏండ్లు నిర్విరామంగా కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే రాష్ట్రం ఆగమైందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణ గౌడ్, నర్సింహాగౌడ్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, రామకృష్ణ, పట్టణాధ్యక్షుడు సురేశ్ గౌడ్, మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, సాయిలు, వెంకట్రాములు పాల్గొన్నారు.

కేసీఆర్ త్యాగ ఫలితమే నేటి తెలంగాణ విజయం

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, జూన్ 2: కేసీఆర్ త్యాగ ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తెలంగాణ విజయానికి నాంది పలికిన రోజు అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిన్నహనుమంతు అధ్యక్షతన సోమవారం ఉదయం జాతీయ రహదారిపై అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా విష్కరణకు హాజరయ్యారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి యాదవనగర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మైపాల్ రెడ్డి, నాయకులు రాజుల ఆశిరెడ్డి, రాజేశ్‌గౌడ్, రాములు, మొగులప్ప, అన్వర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది:02-06-2025

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా శ్రీమతి శాంతి .M భర్త కీ॥శే॥ పరుశరామ్ ఈ క్రింద కనబడిన ఆస్తి యొక్క ప్లాట్‌ను శ్రీమతి రేణుక.M భర్త శ్రీ. M.చంద్రశేఖర్ గారి దగ్గర రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు No.5337/2022 ద్వారా కొన్నారు. తదుపరి సదరు దస్తావేజు యొక్క లింక్ డాకుమేట్లను పరిశీలించగా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ No.3124/1982, బస్సులో ప్రయాణం చేయుచుండగా 17-01-2022, నాడు తప్పిపోయినదని శ్రీమతి రేణుక.M తెలిపినారు. ఎంతగా వెతికినను దొరుకనందున 17-01-2022, నాడు రూరల్ పోలీస్ స్టేషన్ మహబూబ్‌నగర్‌లో ఫిర్యాదు చేసినారు. ఎంతగా వెతికినను పోలీస్ వారికి కూడా దొరుకనందున "MISSING CERTIFICATE", dated 27-01-2022, శ్రీమతి రేణుక.M గారికి జారీ చేసినారు. సదరు ఆస్తిని కొన్న తరువాత శ్రీమతి శాంతి .M భర్త కీ॥శే॥ పరుశరామ్ గారు, కమీషనర్, మున్సిపాలిటీ, మహబూబ్‌నగర్ వారి అనుమతి పొంది, గృహమును నిర్మించినారు. ఇంకను మున్సిపాలిటీ వారి నుండి ఇంటి నెంబర్ రాని గృహంను శ్రీ M.శివ ప్రసాద్ తండ్రి M.చంద్ర శేఖర్ గారు "TATA CAPITAL, Housing" వారి ఋణ సహాయంతో రిజిస్టర్ డాక్యుమెంట్ No. 5601/2024, ద్వారా కొన్నారు. ఇట్టి గృహం ఋణం "TATA CAPITAL, Housing" వారి నుండి మార్కెడి చేసుకోనుటకై (takeover) స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, క్రిస్టియన్‌పల్లి శాఖను శ్రీ. M. శివ ప్రసాద్ గారు సంప్రదించినారు. సదరు ఆస్తికి సంభందించి తప్పిపోయిన document No. 3124/1982, దస్తావేజుకు బదులుగా అట్టి దస్తావేజు నిజప్రతిని S.R.O. Mahaboobnagar నుండి పొంది, సదరు ఆస్తిని తాకట్టు పెట్టుకొని బ్యాంకు వారు గృహ ఋణము ముంజూరు చేయదలుచుకొన్నారు. అట్టి ఋణ మంజూరి విషయంలో ఎవరికైన, వ్యక్తులకుగాని, సంస్థలకు గాని, ఇతర బ్యాంకు లకు గాని ఆక్షేపణలు, హక్కులు, అభ్యంతరములు ఉన్నచో సంభందిత నిజ ధ్రువ పత్రములతో ఈక్రింద కనబడిన చిరునామాలో ఈ ప్రకటన వెలుబడిన తేది నుండి 7 దినములలో సంప్రదించ గలరు, లేని యెడల ఎవ్వరికీని ఎట్టి అభ్యంతరములు , హక్కులు, ఆక్షేపణలు లేవని భావించి, బ్యాంకు వారు ఋణ మంజూరి ప్రక్రియను సాగించెదరు. తదుపరి వచ్చు ఎట్టి అక్షేపణలు అభ్యంతరాలు, చెల్లనేరవు.

ఆస్తి షెడ్యుల్: నూతనముగా నిర్మించి మునిసిపాలిటీ నెంబర్ ఇంకా రాని గృహం , ప్లాట్ నెంబర్ : 168, విస్తీర్ణము: 200.00 చ.గ. 167.22 చ.మీ..పై గలది. Sy.No.314, పాలకొండ గ్రామ పంచాయతి, గ్రామము, మహబూబ్‌నగర్ మండలం (u) మరియు జిల్లాలో గలది. (ప్రస్తుతం మహబూబ్ నగర్ మున్సిపల్ లిమిట్స్‌లో గలది).

ఇందుకు హద్దులు: తూర్పు: ప్లాట్ నెంబర్ 169, పశ్చిమం: ప్లాట్ నెంబర్ 167, **ఉత్తరం :** 22'.00" రోడ్, **దక్షిణం :** ఇతరుల ఖాళీప్లాట్.

V. NARASIMHARAO, Advocate.
H.No.1-4-195, Bayammathota, Mahaboob Nagar,
Mobile No.8309645072 / 9441487699,
e-mail: veldanadarao@gmail.com

మూసాపేట, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం అడ్డాకుల మండల కేంద్రం తిప్పోటు, మూసాపేటలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణులు జెండావిష్కరణ చేశారు. అదేవిధంగా దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనకబాటు

ఊట్కూర్, జూన్ 2: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యావత్ భారత దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో పదేళ్ల వెనకబాటుకు గురైందని మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఊట్కూర్, చిన్నపొర్లలో బీఆర్ఎస్ నాయకులు గులాబీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, యువజన అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, శివారెడ్డి, ఇర్షద్ పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జూన్ 2: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. తాసీల్దార్ రవి, మండల ప్రత్యేక అధికారి ఉమాపతి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ఎస్సై కృష్ణంరాజు, హెచ్ఎంలు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్య ప్రకాశ్‌రెడ్డి, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహమ్మదాబాద్, జూన్ 2: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కారాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసీల్దార్ కార్యాలయంపై విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంపై నరేందర్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ఆయా ప్రభుత్వం కార్యాలయాలపై అధికారులు జెండావిష్కరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, జూన్ 2: మండలంలోని ప్రతి జీపీ, ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్ట్యానాయక్, ఏపీఎం సుదర్శన్, ఎంఈవో గోపాల్‌నాయక్, ఏవో కిరణ్‌కుమార్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా పార్టీల, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, జూన్ 2: జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు సిగ్నల్‌గడ్డలోని అంబేద్కర్, జ్యోతిరావుపూలే, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ జ్యోతి, మాజీ చైర్మన్ కాట్రపల్లి లక్ష్మయ్య, రవిశంకర్, మీన్హాజోద్దిన్, రేణుక, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

కౌకుంట్ల, సీసీకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 2: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు ఆయా మండలాల్లోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రైతు వేదికలు, జీపీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిదంగా బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రాల్లో గులాబీ జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు.

భూత్పూర్‌లో జెండావిష్కరించిన జీఎమ్మార్

భూత్పూర్, జూన్ 2: రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నూరుల్ నజీబ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నవీన్ గౌడ్, మండలాధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో...

ధన్వాడ, జూన్ 2: తాసీల్దార్ సింధుజా, ఎంపీడీవో సాయిప్రకాశ్, ఎస్సై రాజశేఖర్ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగరవేశారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జూన్ 2: ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, అధికారులు పాల్గొన్నారు.

మాగనూర్ మండలంలో..

మాగనూర్, జూన్ 2: మండల కేంద్రంలో ఎంపీడీవో, తాసీల్దార్, మహిళా సమాఖ్య, రైతువేదికల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతం తెలంగాణ అమర వీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, తాసీల్దార్ సురేశ్, ఎంపీడీవో రహ్మతుద్దీన్, స్పెషలాఫీసర్ ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. –

దేవకద్ర మండలంలో..

దేవరకద్ర, జూన్ 2: ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్, పీహెచ్‌సీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అవతరణ వేడుకలు నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌యాదవ్, పట్టణాధ్యక్షుడు బాల్‌రాజు, చల్మారెడ్డి, యుగేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, కొండారెడ్డి, సయ్యద్‌గౌస్, భార్గవ్ తదితరులు పాలొంగన్నారు.

బాలానగర్‌లో జెండావిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్పీ కార్యాలయంలో..

మహబూబ్‌నగర్, జూన్ 2: మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జానకి జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు శాఖ సేవల గురించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీసు శాఖ కీలక భూమిక పోషిస్తుంన్నారు. ప్రజల రక్షణ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి ప్రశంసనీయమైనదని, పోలీసులు నిష్ట, క్రమశిక్షణతో సేవలందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు కృష్ణయ్య, రవి, నాగేశ్, పీఆర్‌వో శ్రీనివాసులు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

కోస్గి, జూన్ 2: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శివాజీ కూడలిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ మాటలే తప్ప చేతలలో ఎలాంటి కార్యక్రమాలు చెయ్యడం లేదన్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చెయ్యకుండా ప్రజలను మభ్యపెట్టే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, వెంకట్‌నర్సింహులు, సాయప్ప, చెన్నప్ప, మహేశ్‌గౌడ్, సాయిలు, నీలప్ప, పోశప్ప తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేటరూరల్, జూన్ 2: డీఈవో గోవిందరాజులు, తాసీల్దార్ అమరేందర్‌కృష్ణ, ఎంపీడీవో సుదర్శన్, ఎంఈవో బాలాజీ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. జీపీల వద్ద ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, రైతువేదికల వద్ద ఎఈవోలు, పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ పతకాన్ని ఎగురవేశారు.

గ్రామ గ్రామాన జెండావిష్కరణ

బాలానగర్/రాజాపూర్, జూన్ 2: బాలానగర్, రాజాపూర్ మండల కేంద్రాల్లో తాసీల్దార్లు శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ జెండావిష్కరణ చేశారు. బాలానగర్‌లో బీఆర్ఎస్ నాయకులు వెంకటాచారి, శ్రీనివాసరావు, చెన్నారెడ్డి, లక్ష్మణ్‌నాయక్, ప్రకాశ్, గోపీనాయక్, లక్ష్మయ్య, రవి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీఆర్ఎస్ పోరాట ఫలితమే..

మరికల్, జూన్ 2: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ ఏర్పాటైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటులో అమరులైనవారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో రవికుమార్, మతీన్, చంద్ర శేఖర్, శ్రీనివాసులు, రామ స్వామి, మల్లేశ్, బాలకృష్ణ, కృష్ణయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో..

మద్దూర్, జూన్ 2: ఉమ్మడి మద్దూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. రెండు మండలాల్లో బీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్, కొత్తపల్లి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి బీఆర్ఎస్ జెండాలను ఎగరవేశారు. పండ్లు, మిఠాయిలను పంపిణీ చేవారు.

మరికల్ మండలంలో..

మరికల్, జూన్ 2: మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన ఇంటీగ్రేటెడ్ కాంప్లెక్స్‌లో ప్రత్యేకాధికారి, జెడ్పీ సీఈవో శైలేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐ కార్యాలయంలో సీఐ రాజేందర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాములు జెండావిష్కరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఏంఈవో శారదనందిని, ఏవో రహమాన్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో పోలీసుశాఖ పాత్ర ఎనలేనిది

● జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

జెండావందనం చేస్తున్న డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

మహబూబ్‌నగర్, జూన్ 2: తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో పోలీసు శాఖ పాత్ర ఎనలేనిదని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా జోగుళాంబ జోన్ డీఐజీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పోలీసు శాఖ మెరుగ్గా పని చేస్తుందన్నారు. ప్రజల రక్షణకు పోలీసు సిబ్బంది కట్టుదిటంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఐలు కృష్ణయ్య, రవి, నాగేశ్, డీఐజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మరికల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న అధికారులు

మాగనూర్‌లో జెండావిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోస్గిలో జెండావిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జిల్లాను అభివృద్ధిలో నిలుపుదాం

● మంత్రి జూపల్లి కృష్ణారావు

● కలెక్టరేట్‌లో అట్టహాసంగా అవతరణ వేడుకలు

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 2: జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడానికి అందరి సహకారం అవసరం అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిపై మంత్రి సందేశం ఇచ్చారు. అనంతరం తెలంగాణ అమర వీరుల కుటుంబాలను మంత్రి సత్కరించి సన్మానించారు. కలెక్టరేట్‌లో ప్రభుత్వ శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జానపద గేయాలకు చిన్నారుల నృత్యం విశేషంగా అందరినీ అలరించింది. కుండలపై కూర్చుని చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో అవరణలో ఉన్న అమరవీరుల స్థూపానికి మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో రైతునేస్తం కార్యక్రమం ప్రారంభించి అభ్యుదయ రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను 14 మందికి అందజేశారు. పునాది వరకు నిర్మాణం చేసుకున్న నలుగురు లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులు, బ్యాంకు లింకేజీ కింద 130 మహిళా సంఘాలకు రూ.10కోట్లు రుణ మంజూరు చెక్కు, స్త్రీనిధి ద్వారా 212 మంది మహిళా సంఘాల సభ్యులైన లబ్దిదారులకు రూ.5కోట్ల రుణం మంజూరు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆత్మబలిదానాల ఫలితమే తెలంగాణ

● పీయూ వీసీ శ్రీనివాస్